తేది07.05.2026

**శ్రీయుత గౌరవనీయులైన చైర్మెన్,**

**తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి, హైద్రాబాద్ గారికి.**

ఆర్యా,

విషయము:- ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ యొక్క బహిరంగ ప్రకటన తేది: 10.04.2026 ఓ.పి.నెం.08/2026 నందు నాయొక్క అభ్యంతరం తెలియజేస్తున్న విషయము.

-- -- --

నా మనవి ఏమనగా, నేను సెస్ వినియోగదారున్ని నాపేరు......KODAM UDAY KUMAR...... తండ్రి......VAIKUNTAM...... నివాసం:......Hno 6-6-281, Geethanagar, Sircilla...... విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం......1112537840...... కలదు. నేను సెస్ పరిధిలో నివసిస్తూ, సెస్ సంస్థ యొక్క విద్యుత్ సేవలను గత (56) సంవతసరాల నుండి సమర్ధవంతంగా పొందుచున్నాను.

మా యొక్క వెనుకబడిన ప్రాంతంలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం గత (56) సంవత్సరాల క్రితం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో మరియు వినియోగదారులమైన మాయొక్క వాటాధనంతో మేము సెస్ సంస్థను ఏర్పాటు చేసుకుని అప్పటి నుండి నేటి వరకు నిరంతరాయంగా, సిరిసిల్ల పట్టణ పద్మశాలీయులు కుటీరపరిశ్రమ అయిన మరమగ్గాలకు, కమర్షియల్, గృహ విద్యుత్, రైస్‌మిల్‌లకు , నిరంతరాయంగా ఏలాంటి ఇబ్బందులు లేకుండా, మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరాను సెస్ సంస్థ అందిస్తూ వచ్చినది. మరియు సెస్ సంస్థ అందిస్తున్నటువంటి మెరుగైన విద్యుత్ సేవలకుగానూ కేంద్రప్రభుత్వం నుండి అవార్డులు కూడా వచ్చిన విషయం తమరికి తెలిసినదే, కానీ కొంత మంది గిట్టనివారు వారి యొక్క స్వార్ధ ప్రయోజనాల కోసం సెస్ విద్యుత్ సంస్థపై తప్పుడు ఆరోపణలు చేయడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఎన్.పి.డి.సి.ఎల్ లో విలీనం చేయుటకు అడుగులు వేస్తున్నదనే విషయం, సెస్ వాటాదారులమైన మాకు తెలిసినది.

కావున మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తున్న సెస్ విద్యుత్ సంస్థను యదావిధిగా కొనసాగిస్తూ, సెస్ సంస్థ యొక్క లైసెన్స్‌ను రెన్యువల్ చేయవలసినదిగా కోరుతున్నాము. లైసెన్స్ రెన్యువల్ చేయలేని పక్షంలో వాటాదారులము మరియు వినియోగదారులమైన మేము అందరం కలిసి, ఉమ్మడిగా ప్రభుత్వంపైన నిరసన కార్యక్రమాలు మరియు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయుటకుకూడా వెనుకాడబోమని తమరికి సవినయముగా మరియు వినమ్రపూర్వకముగా తెలియజేయుచున్నానము.

పైన తెలుపబడిన బహిరంగ ప్రకటననందు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ తమ యొక్క రిటైల్ సరఫరా లైసెన్స్ పరిధిని సెస్ లిమిటెడ్ సిరిసిల్ల యొక్క పరిధిలోకి విస్తరించుటకు ఓ.పి.నెం. 8/2026 ను గౌరవ తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి సమక్షంలో సమర్పించడం జరిగింది. ఇట్టి విషయములో ఎట్టి పరిస్థితులలో కూడా సహాకార రంగంలో దేశంలో ఉత్తమ సేవలను అందిస్తూ, రాష్ట్రంలోనే సహాకార రంగానికి తలమాణికంగా ఉన్న సెస్ లి॥., సిరిసిల్ల విద్యుత్ పంపిణీ పరిధిలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ రిటైల్ సరఫరా లైసెన్స్ జారీ చేయవద్దని సహాకార విద్యుత్ సరఫరా సంఘం లిమిటెడ్ సిరిసిల్ల యొక్క వాటాదారులమైన మేము తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వెంటనే గౌరవ తెలంగాణ నియంత్రణ మండలి వారు సెస్ సంస్థ యొక్క విద్యుత్ సరఫరా లైసెన్స్ రెన్యువల్ చేసి సంస్థను యదావిధిగా కొనసాగించగలరని మనవి చేయుచున్నాము.

మీ భవదీయ

(signature)

పేరు : Kodam Udaykumar

తండ్రి : Vaikuntam

ఇ.నెం.: Hno 6-6-281, Geethanagar

గ్రామము: Srcl

మండలం: Srcl